ప్రజాశక్తి

శుక్రవారం 8 సెప్టెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

వ్యవసాయం, విద్య, వైద్యంపైనే ప్రధాన చర్చ?

నేడు జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం - సమస్యలపై ధ్వజమెత్తనున్న ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి -గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరగనుంది. ఈ సమావేశంలో వ్యవసాయం, విద్య, వైద్యం, సాంఘిక సంక్షేమం, పంచాయతీరాజ్ తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. గతనెల 19, ఈనెల 2వ తేదీన సమావేశం జరుగుతుందని ప్రకటించినా ఇప్పటికి రెండుసార్లు వేర్వేరు కారణాల వల్ల వాయిదా పడింది.

జిల్లాలో ప్రధానంగా వర్షాభావంపై తీవ్ర స్థాయిలో చర్చ జరగనుంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు సమావేశంలో వివిధ శాఖలపై చర్చించనున్నారు. పల్నాడు జిల్లాను వర్షాభావం వెంటాడుతోంది. ఖరీఫ్ సాగుపై అయోమయం ఏర్పడింది. సాగర్ ఆయకట్టులో వరి సాగు చేయవద్దని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. పల్నాడు జిల్లాలో మొత్తం 5.12 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలుసాగు అవుతాయని అంచనా వేయగా ఇప్పటి వరకు రెండు లక్షల ఎకరాల్లో కూడా పంటలను సాగు చేయలేకపోయారు. తాజాగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో కొంత మంది రైతులు మిర్చి సాగు చేస్తున్నా వారు కూడా రానున్న మూడు నెలల్లో సాగర్ జలాశయానికి నీరురాకపోతే తమ పరిస్థితి ఏమిటన్నదీ అంతుబట్టడం లేదని వాపోతున్నారు. డిసెంబరు నుంచి మార్చిలోగా మిర్చికి మూడు తడులు నీరందించగలిగితేనే కొంతవరకు మంచి దిగుబడులు వస్తాయని రైతులు చెబుతున్నారు. నీరు రాకపోతే మాత్రం పెట్టిన పెట్టుబడి కూడా రాదంటున్నారు. అలాగే వరి సాగు చేసే భూముల్లో ప్రత్యామ్నాయంగా ఏ

పంటలు వేయాలన్నదీ అధికారులు రైతులకు ఇంకా పూర్తిగా అవగాహన కల్పించలేకపోయారు.

పల్నాడులో వరుసగా మూడు నెలల పాటు వర్షపాతం భారీగా లోటు ఉండటం వల్ల కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. కరువును ఎదుర్కొంనేందుకు వీలుగా రైతులను సన్నద్ధం చేయడంపై యంత్రాంగం ఇంకా దృష్టిసారించడం లేదు. కృష్ణా డెల్టాలో పట్టిసీమ నుంచి గోదావరి జలాలు వస్తున్నా పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నారని చెబుతున్నారు. ఇప్పటికి కాల్వలకు పూర్తిస్థాయిలో నీరు ఇవ్వకపోవడం వల్ల చివరి భూములకు నీరు అందని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా బాపట్ల జిల్లాలోని చీరాల డివిజన్‌లో ఇబ్బందులు నెలకొన్నాయి.

వైద్య ఆరోగ్యశాఖకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నా క్షేత్రస్థాయిలో వైద్యులు, సిబ్బంది సరిగా పని చేయకపోవడం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదని ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే పిహెచ్‌సి, సిహెచ్‌సిలకు వైద్యులు, సిబ్బందిసరిగా పనిచేయని పరిస్థితినెలకొందని ప్రతి సమావేశంలో జెడ్‌పిటిసి, ఎంపిపిలు అధికారులను నిలదీస్తుంటారు. విద్యాశాఖకు సంబంధించి పాఠశాలల్లో నాడు-నేడు పనులు మందగమనంగా సాగుతున్నాయి. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల కొరత, ఏడాది పొడవునా సిఫార్సులతో బదిలీలు వల్ల విద్యాశాఖలో గందరగోళం నెలకొంది. విద్యార్థులు అధికంగా ఉన్న జెడ్‌పి పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. విలీనం వల్ల దూరం పెరిగి పలువురు విద్యార్థులు పాఠశాలలకు దూరం కావడం, ప్రైవేటు పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితులు వస్తున్నాయన్న విమర్శలున్నాయి. జిల్లాలో సాంఘికసంక్షేమ శాఖకు సంబంధించి వసతిగృహాల నిర్వహణపై పర్యవేక్షణ కొరవడింది. మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడం, అసౌకర్యాల నడుమ ప్రభుత్వ వసతిగృహాల్లో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇలా వివిధ శాఖలకు సంబంధించి జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు క్షేత్రస్థాయి సమాచారంతో ప్రశ్నించిన సందర్భంలో సమాధానం చెప్పడానికి జిల్లా అధికారులు పలుమార్లు ఇబ్బంది పడిన పరిస్థితులు నెలకొంటున్నాయి.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

ఆరుతడి పంటలు శ్రేయస్కరం

వరి వేయద్దు : నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రస్తుతం వర్షాభావం, ప్రాజెక్టు జలశయాల్లో నీటినిల్వలు తక్కువుగా ఉండటం వలన నాగార్జున సాగర్ కుడి కాల్వ ఆయకట్టు పరిధిలో వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేసేలా రైతులకు ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జరిగిన జిల్లా 46వ నీటిపారుదల సలహా మండలి, వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులలో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు గురించి నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎస్ఇ మొహిద్దీన్ వివరించారు. కృష్ణాపశ్చిమ డెల్టా, గుంటూరు ఛానల్, నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాల్వ కింద ఆయకట్టులో ప్రస్తుతం పంటల సాగు వివరాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖాధికారి రవీందర్ వివరించారు.

మంత్రి రాంబాబు మాట్లాడుతూ పశ్చిమ డెల్టాకు పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు, తరువాత పులిచింతల నుంచి కృష్ణా జలాలు అందిస్తామన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం నిల్వ ఉన్న నీరు కేవలం తాగునీటి అవసరాలకే సరిపోతుందన్నారు. సాగర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో వచ్చే వరకు సాగర్ కుడి కాల్వ ఆయకట్టులో పంటలకు నీరు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. అందువల్ల వరి తప్ప ఇతర ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు. కృష్ణా పశ్చిమ డెల్టా కెనాల్‌లోని నీటిని సద్వినియోగం పరుచుకునేలా పటిష్ట ప్రణాళికతో వారాబందీకి షెడ్యూల్ రూపొందించి పంటలు అధికదిగుబడులు సాధించేలా సాగునీరు అందించేలా ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణాపశ్చిమ డెల్టాకు ప్రస్తుత సీజన్‌లో పంటలకు 14.60 టీఎంసీలు అవసరం ఉండగా, 11.00 టీఎంసీలు నీరు లభ్యత ఉందని, మిగతా 3.6 టీఎంసీలు పులిచింతల ప్రాజెక్టు నుంచి వచ్చే అవకాశం ఉందని అన్నారు. అనంతరం మంత్రి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులలో గతంతో పోలిస్తే నీటి నిల్వలు చాలా 2లో

మాట్లాడుతున్న అదనపు డిజిపి సంజయ్

అట్రాసిటీ ఫిర్యాదులకు ప్రాధాన్యం

- ఎస్‌సి,ఎస్‌టి కేసులపై ప్రాంతీయ సదస్సులు
- పోలీసులు, న్యాయవాదులకు అవగాహన

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారా నిరోధక చట్టం కింద వస్తున్న బాధితుల నుంచి వస్తున్న ఫిర్యాదులను సత్వరం పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు రాష్ట్ర సిఐడి అదనపు డిజిపి ఎన్.సంజయ్ తెలిపారు. గుంటూరు బ్రాడిపేటలోని ఓ హోటల్‌లో గురువారం ఎస్‌సి, ఎస్‌టి కేసులపై సిఐడి విభాగం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఇదే రీతిలో ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తామన్నారు. రాజమండ్రి, విశాఖపట్నం, నెల్లూరు, తిరుపతి తదితర ప్రాంతాల్లో ఈ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కేసులపై 2లో

పిల్లలందర్నీ బడిలో చేర్పించేందుకు చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న జెసి రాజకుమారి

ఐదు నుండి 18 ఏళ్లలోపు పిల్లలందర్నీ విద్యాసంస్థల్లో చేర్పించి నూరు శాతం గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కే.ఎస్. జవహర్‌రెడ్డికి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్. జవహర్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ హాల్ నుండి పాల్గొన్న జెసి జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోకు సంబంధించి 560 క్లస్టర్ సచివాలయాల్లో ఇప్పటికే 551 క్లస్టర్ సచివాలయాల్లో నూరుశాతం నమోదైనట్లు చెప్పారు. మొదటి తరగతి నుండి పదవ తరగతి వరకు డ్రాపౌట్స్ లేకుండా ప్రతి ఒక్కర్నీ తిరిగి పాఠాశాలల్లో చేర్పించేలా నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత కాకపోవడం వలన డ్రాప్ ఔట్ అయిన వారిని తిరిగి కళాశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమావేశంలో డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ ఎ.శ్రావణ్‌కుమార్, డిఇఒ పి.శైలజ, జెడ్పీ సిఇఒ జె.మోహన్‌రావు పాల్గొన్నారు.

వైద్యులు, సిబ్బందికి ముగిసిన ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న డాక్టర్ జి.చంద్రశేఖర్

చిన్న పిల్లలలో పుట్టుకతో వచ్చే చెవుడు, మూగ, వ్యాధులు ఇతర లోపాలు గుర్తించి వైద్యం చేయిస్తే చిన్నారులలో ఆయా లోపాలను సరిచేసే అవకాశం ఉంటుందని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ జి.చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో మూడ్రోజులుగా నిర్వహిస్తున్న 4డి స్క్రీనింగ్ శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా డాక్టర్ జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు 330 మంది సిబ్బందికి శిక్షణిచ్చామన్నారు. చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే లోపాలకు వైద్యం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పల్నాడు రోడ్డులోని మాతాశిశు హాస్పిటల్‌లో అందుబాటులో ఉందన్నారు. 19 ఏళ్లలోపున్న వారికి వచ్చే అన్ని సమస్యలకూ వైద్య సేవలు ఉంటాయని చెప్పారు. పిడియాట్రీషియన్, మెడికల్ ఆఫీసర్, డెంటల్ మెడికల్ ఆఫీసిర్, ఫిజియో తెరపిస్ట్, ఆడియోలాజిస్ట్, సైకాలాజిస్టు, ఆప్టోమెట్రిస్ట్, ఎర్లీ ఇంటర్వెన్షస్ట్, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, సోషల్ వర్కర్ వంటి సిబ్బంది రోజు ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉంటారని వివరించారు. ఈ అంశాల్లో ప్రత్యేక శిక్షణిచ్చామని, ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నిరసనలో మాట్లాడుతున్న వార్డు సభ్యులు

'అక్రమ పద్ధతిలో ఉపసర్పంచ్ ఎన్నిక'

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో ఈనెల 4వ తేదీన ఉప సర్పంచ్ ఎన్నిక అధర్మబద్ధంగా నిర్వహించారని వార్డు సభ్యులు కొలుమూల జానీబాష, సైదాబి గురువారం ఆరోపించారు. గ్రామ అభివృద్ధి కోసం అని చెప్పి తమతో సంతకాలు చేయించుకొని అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక జరిగిందని చెప్పారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై పల్నాడు జిల్లా కలెక్టర్, మండల రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, వార్డు సభ్యులందరినీ సమావేశపరిచి మరోసారి ఎన్నిక నిర్వహించాలని కోరారు.

ఆలయంలో జడ్జి రామకృష్ణప్రసాద్

అమరేశ్వరాలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి రామకృష్ణ ప్రసాద్

ప్రజాశక్తి -అమరావతి

స్థానిక అమరేశ్వరాలయాన్ని హైకోర్టు న్యాయమూర్తి జి.రామకృష్ణ ప్రసాద్ గురువారం సందర్శించారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపీనాథశర్మ పర్యవేక్షించారు. ఆలయంలో నిత్యం జరిగే అన్నదానానికి గురువారం భక్తుల నుండి రూ.22081 విరాళం అందినట్లు గోపీనాథ్‌శర్మ తెలిపారు.

ఉట్టి కొట్టిన మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని స్థానిక వడ్డవలిలో వైసిపి యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. తొలుత స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నిమ్మకాయ రాజనారాయణతో కలిసి పూజలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన వినాయకుని ఉత్సవ రథాన్ని ఆయనే స్వయంగా నడిపారు. అనంతరం యువకులు ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత స్థానిక వైసిపి కార్యాలయం నుండి భారీ ర్యాలీ వడ్డవలి వరకు వెళ్లారు.

ఉట్టిని కొడుతున్న మంత్రి అంబటి రాంబాబు

అత్తలూరు ఆర్గానిక్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీకి జాతీయ అవార్డు

కంపెనీ అధ్యక్షునిగా ఢిల్లీలో అందుకున్న పల్నాడు కలెక్టర్ ఎల్.శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వ్యవసాయంలో వినూత్న పద్ధతులతో ఫలితాలు సాధించిన పల్నాడు జిల్లా అమరావతిలోని అత్తలూరు ఆర్గానిక్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ జాతీయ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును కంపెనీ అధ్యక్షులు, పల్నాడు జిల్లా కలెక్టర్ అయిన ఎల్.శివశంకర్ గురువారం అందుకున్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతో పాటు సేంద్రీయ ఎరువుల వినియోగంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. వ్యవసాయం, ఉద్యానవన పంటలు, ప్రకృతి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించిన రైతులను 'రైతుకు వందనం' పేరుతో ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సత్కరించి ప్రశంసా పత్రాలు ఇస్తున్నారు. కలెక్టర్ కార్యాలయంలో సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన ఉత్పత్తులకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసి ప్రజలలో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు.

అమరావతి మండలం అత్తలూరు ఆర్గానిక్ ఫామ్‌కు ఆర్థిక సహాయం అందించటంతో ఆర్గానిక్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ముందంజలో నిలిచింది. దీనిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం అత్తలూరు ఆర్గానిక్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది. అత్తలూరు పాలెం ఆర్గానిక్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్స్‌కు 2023 సంవత్సరంలో ప్రకతి వ్యవసాయ మార్కెట్ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి జైవిక్ ఇండియా జాతీయ అవార్డుకు ఎంపికైంది.

ఢిల్లీలో అవార్డు అందుకుంటున్న జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

గ్రామంలోని 450 మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం విధానాలు పాటిస్తూ వరి, మిరప, కూరగాయలు పంటలను పండిస్తూ వారి వద్ద ఉన్న సేంద్రియ ఆహార ఉత్పత్తులను నేరుగా అత్తలూరు ఆర్గానిక్ కంపెనీ వారే కొనుగోలు చేసి మార్కెట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బయోప్యాచ్ ఇండియా నేచురల్ ఎక్స్‌ప్రో న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమానికి అత్తలూరు రైతు ఉత్పత్తిదారుల సంఘానికి అధ్యక్షులైన జిల్లా కలెక్టర్ శివశంకర్ జాతీయ అవార్డును గురువారం ఢిల్లీలో ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ,రైతు సాధికార సంస్థ చైర్మన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వర్సిటీ నూతన పాలకమండలి నియామకం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నూతన పాలక మండలి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు విడుదల చేసింది. వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ హోదాలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్ హోలో గుంటూరు ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ కళాశాల డాక్టర్ విఆర్ జోత్స్నకుమారి, వర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ కేటగిరిలో ప్రొఫెసర్ ఎం.జగదీష్ నాయక్, ప్రొఫెసర్ కె. సుమంత్ కుమార్, అనుబంధ కళాశాల అధ్యాపకుల హోదాలో మరోసారి గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు డాక్టర్ సాహెద అక్తర్‌ను పాలక మండలి సభ్యులుగా నియమించారు. వీరితోపాటు పారిశ్రామికవేత్త సిహెచ్ ఏపీ రామేశ్వరరావు, సామాజిక కార్యకర్త ఇండ్ల రాధా, వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట వెంకటేశ్వర్లు, గుంటూరు ప్రోవిన్సీ హెల్త్ అండ్ సోషల్ మిషన్ కో-ఆర్డినేటర్ క్లేతస్ డైసీలను పాలకమండలి సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రిన్సిపాల్ సెక్రటరీ జై శ్యామలరావు ఉత్తర్వులు జారీ చేశారు. వీరంతా మూడేళ్లపాటు పాలక మండలి సభ్యులుగా కొనసాగనున్నారు.

ఆరుతడి పంటలు శ్రేయస్కరం

(మొదటి పేజీ తరువాయి)

తక్కువగా ఉన్నాయన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో 82.96 టీఎంసీల, నాగర్జునసాగర్ ప్రాజెక్టులో 154.99 టీఎంసీలు, పులిచింతల ప్రాజెక్టులో 21.36 టీఎంసీలు ఉన్నాయన్నారు. గత 122 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా సాధారణ వర్షపాతం కంటే 38 శాతం తక్కువగా ఉందని, రైతులు ఆరుతడి పంటలు, నీటి మీద తక్కువ భారం పడే పంటలు వేసుకోవాలని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీలు ఎం.హనుమంతరావు, సిహచ్.ఏసురత్నం, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, జెసి జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, ఇరిగేషన్ ఎస్ఇ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

అట్రాసిటీ ఫిర్యాదులకు ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు, న్యాయవాదులు, న్యాయమూర్తులు త్వరతిగతిన పరిష్కరించేందుకు వీలుగా తగిన చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కేసులపై పోలీసు అధికారులు నిశిత పరిశీలన చేసి సత్వరన్యాయం జరిగేలా చూడాలన్నారు. కోర్టులో కూడా విచారణ వీలైనంత త్వరగా ముగించాలన్నారు. ఎస్‌టి కమిషన్ చైర్మన్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎస్‌టిలపై పెరుగుతున్న దాడులపై అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలన్నారు. బాధితులకు రక్షణ కల్పించాలని కోరారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి మాట్లాడుతూ వీలైనంత వరకు కేసులను ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంచకుండా త్వరగా విచారణ చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా నాల్గో అదనపు కోర్టు, ఎస్‌సి, ఎస్‌టి కేసులు విచారణ న్యాయమూర్తి శరత్‌బాబు, సిఐడి ఐజి శ్రీకాంత్, ఎస్‌పిలు ఆరీఫ్ హఫీజ్, సరిత, ఫకీరయ్య, పలువురు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వైద్యులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

'మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌ను ప్రక్షాళన చేయాలి'

ప్రజాశక్తి - మంగళగిరి

పెదవడ్లపూడిలోని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యాలయంలో ఒరిజినల్ దస్తావేజులను పెదకాకానికి చెందిన ఫణీంద్ర అనే దుండగుడు అపహరించుకుపోయాడని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ ఆరోపించారు. ఈ విషయంపై ఫిర్యాదు చేసినప్పటికీ మంగళగిరి గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేయలేదని ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ ఆదేశాలను కూడా తుంగలో త్రొక్కుతున్నారని విమర్శించారు. మంగళగిరి పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం సాయంత్రం విలేకర్లతో మాట్లాడారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు రాష్ట్రంలోని 750 పోలీస్ స్టేషన్లలో ఎక్కడా లేదని అన్నారు. ఆ స్టేషన్‌లో అధికారులు, సిబ్బందిని తొలగించి సమర్థులైన వారిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీ తర్వాత విజయవాడలో ధర్నా చేయనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో చోరీలు, దౌర్జన్యాలు, దాడులు ఎక్కువైపోయాయని చోరీల్లో రికవరీలు లేవని పోలీసుల నిర్లక్ష్యం వల్లనే చోరీలు జరుగుతున్నట్లు కనిపిస్తోందని పోలీసులు దొంగలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. నమోదైన కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేయడం లేదని బాధితులకు న్యాయం చేయటంలో రూరల్ పోలీసులు తీవ్రంగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు.

ప్రామిసరీ నోట్లు కాల్చిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

దుకాణంలో చోరీ - నోట్ల దహనం

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని దేచవరంలో గురువారం తెల్లవారుజామున చోరీ జరిగింది. ఎస్ఐ బాలకృష్ణ వివరాల ప్రకారం దేచవరం గ్రామంలోని మణికంఠ ఫెర్టిలైజర్స్ ఎరువుల దుకాణంలో గుర్తుతెలియని వ్యక్తులు సుమారు రూ.3 లక్షలు చోరీ చేశారు. అనంతరం దుకాణంలోని ప్రామిసరీ నోట్లు, ఏటీఎం కార్డులను తగలబెట్టారు. సంఘటన స్థలాన్ని సత్తెనపల్లి రూరల్ సిఐ ప్రేమయ్య పరిశీలించారు. క్లూస్ టీం వివరాలు సేకరించారు. దొండేటి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కృష్ణా జిల్లా ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న మాచర్లకు చెందిన పేద విద్యార్థిని కట్టమురి మౌనిక భవ్యకు ఐవిఎఫ్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మిస్టర్ గ్రాండ్ రెడీమేడ్ వస్త్ర దుకాణం యజమాని అత్తులూరి సుబ్బారావు రూ.25 వేలు ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. మౌనిక భవ్య తండ్రి ఎరువుల దుకాణంలో గుమస్తాగా పని చేస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కుమార్తె చదువు మానిపించాలనుకుంటున్న విషయం సన్నిహితుల ద్వారా సుబ్బారావు తెలుసుకున్నారు. దీంతో మౌనిక భవ్యకు ఆర్థిక సహాయాన్ని తన దుకాణంలోనే గురువారం అందజేశారు. భవిష్యత్‌లో విద్యార్థిని మౌనిక భవ్యతో పాటు పేద వైశ్య పిల్లల చదువుకు అవసరమైన నిధులు అందజేస్తానని చెప్పారు.

టీస్టాల్, పాల కేంద్రంలో చోరీ

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో రామాలయం ఎదురుగల టీ స్టాల్, సంఘం డెయిరీ పాయింట్లుకు చెందిన రేకులను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారు. టీ స్టాల్‌లో ఉన్న రూ.4,500, పాల కేంద్రంలో ఉన్న నగదు రూ.15,500ను చోరీ చేసినట్లు షాపుల యజమానులు టి.సురేష్, నాగురుమీరావలి తెలిపారు. ఈ మేరకు పెదనందిపాడు పోలీస్ స్టేషన్‌లో గురవారం ఫిర్యాదు చేయగా ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ కేసు నమోదు చేశారు.

అవుట్‌పోస్ట్ పోలీసుల అలసత్వం

ప్రజాశక్తి -గుంటూరు సిటీ

నిత్యం వందల మంది ప్రజలు అత్యుత్తమ వైద్యం కోసం గుంటూరు సర్వజన ప్రజా వైద్యశాలకు వస్తున్నారు. వీటిలో ఎక్కువగా యాక్సిడెంట్ , కుటుంబ సమస్యలతో ఆత్మహత్యా యత్నాలు, గొడవల కారణంగా జరిగే ఘర్షణలలో తీవ్రమైన ప్రమాదాలకు గురైనవారు తదితర కేసులు ఎక్కువగా వస్తూ ఉంటాయి. వీటిలో ముఖ్యమైన వాటిగురించి జి.జి.హెచ్ అవుట్ పోస్ట్ పోలీసులు ఎం.ఎల్.సి రూపంలో వివరాలు నమోదు చేసి, బాధితులకు సంబతడిచిన ఏరియాలలోని పోలీస్ స్టేషన్ లకు సమాచారం అందించాల్సి ఉంటుంది. జి.జి.హెచ్ లోని ఔట్ పోస్ట్ పోలీసులు విధి నిర్వహణ సమయంలో కార్యాలయంలకు తళాలు వేసి వెళ్లిపోవడంతో కొన్ని కేసులు నమోదుకావడం లేదు. దీనివల్లన క్షతగారులు సరైన సమయంలో సరైన వివరాలతో పోలీస్ కేసు నమోదు చేయించకపోవడంతో కొన్ని కేసులు సరైన సాక్ష్యాధారాలు లేక కేసులు వీగి పోతున్నాయి. 3వారాల క్రితం మేడికొండూరు మండలం మందపాడు గ్రామానికి చెందిన కొరివి రత్తయ్యను అదే గ్రామానికి చెందిన వాళ్ళు భౌతిక దాడి చేసి హత్యాయత్నానికి ప్రయత్నించారని దెబ్బలతో గుంటూరు జి జి హెచ్ కి చేరుకొని చికిత్స పొంది వెళ్ళిపోయారు. పోలీసు కేసు నమోదు చేసేందుకై గురువారం రత్తయ్య కుటుంబ సభ్యులు హాస్పటల్‌లో నమోదు చేసే ఎం.ఎల్.సి వివరాల కోసం రాగా పోలీస్ అవుట్ పోస్టులో వివరాలు నమోదు చేసి ఉండకపోవడంతో చేసేదేమీ లేక అక్కడనుండి వెనుదిరిగారు . కోస్తా జిల్లాలకు ప్రాణధారంగా నిలిచిన జి.జి.హెచ్ లో నిత్యం 1500 నుండి 2000 పైగా ప్రజలు పలు ఆరోగ్య సమస్యలతో ఓ.పి సేవలను ఆశ్రయిస్తున్నారు. ఓ పి రూపంలో వివరాలు నమోదు చేసేందుకై ఎక్కువమంది సిబ్బంది లేకపోవడంతో ఒకే ఓ.పి కౌంటర్లో ఎక్కువ సమయం బాధితులు లైన్లో వేచి ఉండాల్సి వస్తుంది. కొన్ని యాక్సిడెంట్ కేసులలో వెంటనే వైద్యం అందడం లేదని, క్యాజువాలిటీ

దగ్గరలో ఓపికౌంటర్లు సంఖ్య పెంచాలని ప్రజలు కోరుకుంటున్నారు. సంబంధిత అధికారులు దీనిపై దృష్టి పెట్టి ఎం.ఏల్.సి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు జరిగేలా చూడాలని, వాటికి తోడు క్యాజువాలిటీలో మరికొన్ని ఓపికౌంటర్లు పెట్టి, ఎమర్జెన్సీ కేసులలో ఎక్కువ సమయం లైన్లో నుంచున్నే భారాన్ని తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి - దుగ్గిరాల

డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. విజయవాడ నుండి కృష్ణానది కరకట్ట మీదుగా రేపల్లె వెళ్లే బస్సు మండలంలోని పెద్ద కొండూరు గ్రామాల మధ్య రోడ్డు అద్వాన్నంగా ఉండటంతో గుంతలను తప్పించి ప్రక్కనుండి వెళ్లే క్రమంలో ఒరిగిపోయింది. డ్రైవర్ బ్యాలెన్స్ చేయడంతో ప్రమాదం తప్పింది. రోడ్డు గుంతలు పడి అద్వానంగా ఉన్నది. ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి. సంఘటన జరిగిన ప్రాంతంలో కరకట్ట వద్ద దాదాపు 50 మీటర్ల లోతు ఉన్నది. ఎటువంటి నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు వెంటనే స్పందించి ప్రయాణికులను బస్సు నుండి దించి వేశారు. ఈ రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని పరిసర గ్రామాల ప్రజలు ఎప్పటి నుండో చేస్తున్న అభ్యర్థులు అర్జీలు, బుట్ట దాఖలవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

రైల్వే ఉద్యోగి ఆత్మహత్య

ప్రజాశక్తి - తెనాలి

రైల్వే ఉద్యోగి బలవన్మరణానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. రైల్వే ఎస్ఐ ఎల్ సరస్వతి తెలిపిన వివరాల ప్రకారం మచిలీపట్నంలో రైల్వే ఉద్యోగిగా ఉన్న బుజ్జిబాబు (45) స్థానిక రైల్వే క్వార్టర్స్ లో నివాసం ఉంటున్నాడు. రైల్వే స్టేషన్ పడమర బుకింగ్ కౌంటర్ సమీపంలో ట్రాక్‌పైన మృతదేహం ఉందన్న సమాచారంతో అక్కడికి చేరిన పోలీసులు మృతదేహాన్ని రైల్వే ఉద్యోగి బుజ్జిబాబుగా గుర్తించారు. రైల్వే పోలీసులు, కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా వైద్యశాల తరలించారు. కాగా మృతుడు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతునికి భార్య, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.

రేపు గుంటూరులో యానాదుల రాజకీయ భేరి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

యానాదుల రాజకీయ భేరి సభ ఈనెల 9వ తేదీ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరు బ్రహ్మనందరెడ్డి స్టేడియంలో జరుగుతుందని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి చిన పెంచలయ్య తెలిపారు. గుంటూరులోని అంబేద్కర్ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతి కోసం...జాతి భవిష్యత్తు కోసం ఈ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 10 లక్షల జనాభా ఉన్న యానాదులకు రాజకీయంగా ఎటువంటి గుర్తింపు లేదన్నారు. తమ కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఒక అసెంబ్లీ స్థానాన్ని, ఒక ఎమ్మెల్సీ కేటాయించా లన్నారు. ఇప్పటి వరకు ఏ పార్టీ తమను ఆదరించలేదన్నారు. గిరిజన, యానాది ఉద్యోగస్తులు,వ్యాపారులు, రాజకీయ ప్రతినిధులు పెద్ద సంఖ్యలోపాల్గొనాలని కోరారు. అన్నిపార్టీల నాయకులను ఆహ్వానించామన్నారు. గిరిజన ఉప కులాల్లో 37 లక్షలమంది జనాభా ఉండగా ఇందులోయానదులు 10లక్షలమంది ఉన్నారని వీరి అభ్యున్నతికి ఏ పార్టీ కృషి చేస్తే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి తమ మద్దతు ఉంటుందన్నారు. గుంటూరు,నెల్లూరు, బాపట్ల జిల్లాలో అధిక సంఖ్యలో తమ జనాభా ఉందన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యందేటి వెంకట సుబయ్య, అధికార ప్రతినిధి బాపట్ల బ్రహ్మయ్య, సంఘంనాయకులు సూరిబాబు, అంకమ్మరావు, కోటయ్య, శ్రీనివాసులు, మాట్లాడారు. ఈ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు.

గురుకుల పాఠశాలకు ఇన్వర్టర్ బహూకరణ

ప్రజాశక్తి-గుంటూరు

అడవి తక్కెళ్ల పాడులోని అంబేద్కర్ గురుకులంలో విద్యార్థుల సౌకర్యం కోసం రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వికాస్ సర్వీసు ప్రాజెక్ట్ డైరెక్టర్ పోలిశెట్టి ప్రేమ్‌కుమార్ సతీమణి సీతారాణి జ్ఞాపకార్థం ఆమె కుమార్తె రమ్యశిల్ప దాదాపు రూ.40వేల విలువైన ఇన్వర్టర్, బ్యాటరీలు విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రోటరీ జిల్లా పూర్వ గవర్నర్ పి.శివన్నారాయణ మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతికి రోటరీక్లబ్ ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రేమ్‌కుమార్, క్లబ్ అధ్యక్షులు మద్ది రాధాకృష్ణ, సెక్రెటరీ మెహతాబ్‌ఖాన్, కోశాధికారి రాధాకృష్ణయ్య, సభ్యులు దగ్గుబాటి సాంబశివరావు, కె.వెంకటేశ్వరరావు, పి.సుబ్బారావు, బి.వి.అప్పారావు, ప్రిన్సిపాల్ వెస్లీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గంగాధర్ ప్రసాద్

వాతావరణ కాలుష్యంపై టిజెపిఎస్‌లో అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపియస్ కళాశాలలో గురువారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో ప్రపంచ స్వచ్ఛ వాయువు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలంటే వాతావరణం కలుషితం కాకుండా చూడాలని అన్నారు. ప్రాణకోటికి అతి ముఖ్యమైన వాయువును శుభ్రంగా చూసుకునే బాధ్యత మనందరిపైనా ఉందని పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యం కలిగించే వాహనాలను ఉపయోగించొద్దని తెలియజేశారు. ఐటిసి ఎన్విరాన్‌మెంటల్ కోఆర్డినేటర్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇన్‌ఛార్జి సుధా కురుబ, ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ ఎబిపి మనోహర్, పీజీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి, ఎన్ఎస్-ఎస్ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వృద్ధునికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- గుంటూరు సిటీ

పల్నాడు జిల్లా ముత్యాలపాడుకు చెందిన వృద్ధుడు తోట ఆనందరావు (65) విద్యుత్ ఘాతకంతో ఒళ్లంతా కాలిపోయి ప్రాణాపాయ స్థితిలో జిజిహెచ్‌లో అత్యవసర చికిత్స పొందుతున్నాడు. ఆనందరావు బంధువు జొన్నలగడ్డ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక వైసిపి నాయకుడు అన్నపరెడ్డి అశోక్ ఇంట్లో కరెంటు లేకపోవడంతో మద్యం మత్తులో ఉన్న ఆనందరావుకు పని చెప్పాడని, కరెంటు స్తంభంనికి నిచ్చెన సాయంతో పైకెక్కిన ఆనందరావుకు 11కే.వీ వైరు తగలడంతో ఒక్కసారిగా ఒళ్లంతా మంటలు చెలరేగి నిచ్చెన పైనుండి కింద పడ్డాడన్నారు. ఒళ్లంతా కాలిన గాయాలతో స్పృహ లేకుండా పడి ఉన్న ఆనందరావును గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చామన్నారు. పరిస్థితి విషమించడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు మహేష్ తెలిపాడు.

TENALI MUNICIPALITY

E-procurement Short Tender Notice

EPTC NIT No.12/2023-24 / General funds Online tenders are hereby invited from the contractors/contracting agencies for no.of Works :4 for the amount of Rupees in Est Amount. **Rs.51.85** Lakhs. The tender document is available for download from Dt: 08-09-2023 (4.00pm) onwards and last date for bid submission is 15-09-2023 (4.30am) through Further details can be seen at 'e' procurement market Place i.e., **"www.apeprocurement.qov.in".**

COMMISSIONER
TENALI MUNICIPALITY

దస్తావేజులు పోయినవి

కొండెబోయిన పద్మ.,భర్త వెంకటరావు అను నా డాక్యుమెంట్‌ను నా భర్త వెంకటరావు 4-9-2023వ తేదీన ఉదయం మోటారు సైకిల్‌పై ఫొటోస్టాట్ నిమిత్తం విక్రయ దస్తావేజ్ నం.7535/2022 ను రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్దకు తీసుకునిపోయి చూసుకొనగా ఎక్కడో పడిపోయినది. కావున ఎవ్వరికీ అయిన ఈ డాక్యుమెంట్ దొరికినచో ఈ ఫోన్ నం.. 8106987172 కి గాని, నా అడ్రస్సుకు గాని ఇవ్వ గలరు. లేదా సమాచారం ఇవ్వ గలరు...

నా అడ్రస్సు....
కొండెబోయిన పద్మ., భర్త వెంకటరావు,
డోర్.నం.12-109/1, వెంకటాచారి నగర్,
పాటిమీద, చిలకలూరిపేట (పోస్ట్, మండలం),
పల్నాడు జిల్లా-522616,

పొలం పార్టీషన్ దస్తావేజు పోయినది

గోరంట్ల శివరత్నశ్రీ, భర్త ఉదయశంకరరావు, ఫిరంగిపురం గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరుజిల్లా.

శివరత్నశ్రీనైన నేను గుంటూరు నుండి ఫిరంగిపురంనకు 1-9-2023న బస్సులో ప్రయాణిస్తుండగా నా పొలం పార్టీషన్ దస్తావేజు తప్పిపోయినది. ఎంత వెదికినా కనిపించలేదు. తప్పిపోయిన పత్రం ఆధారంగా ఎవరితోను ఎలాంటి లావాదేవీలు జరపకూడదని దీనిద్వారా తెలియపర్చడమైనది. ఎవరైనా లావాదేవీలు జరిపి వుంటే 7 రోజులలోపు పై అడ్రస్‌కు తెలియజేయగలరు.

షెడ్యూల్ : నరసరావుపేట, రి.డి. ఫిరంగిపురం స.డి. ఫిరంగిపురం గ్రామం, ఫిరంగిపురం మండలంనకు చెందిన డి.నెం.192/ఏ1రు, య.12.01 శెంట్లలో య.1.74 శెంట్లు, డి.నెం.190/1రు, య.5.11 శెంట్లలో య.0.30 శెంట్లు, వెరశి య.2.04 సెంట్లకు హద్దులు. తూర్పు : నార్నె కోటేశ్వరరావు భూమి, దక్షిణం: కొమ్మనబోయిన వీరాస్వామి, ఉత్తరం : ఎన్.ఎస్.పి. కాలువ, పడమర : సర్కారు డొంక హద్దులు కలవు.

ఇట్లు
జి.శివరత్నశ్రీ

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 19 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City., Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Battula Mrudula** and 5 Others ... Opponents.

Notice

To,
Opp-2. **Battula Samba Siva Rao,** S/o **Jagannadham,** Occ: Business, resident at D.No. 2-95/A, Brahmanapalli, Rajupalem - 522412, Guntur District.
Opp-3. **Irla Yesu Babu,** S/o **Pitchaiah,** Occ: Police Constable - 4526, Piduguralla Police Station, Guntur District, resident at D.No. 1-70, Brahmanapalli, Reddygudem, Rajupalem-522412, Guntur District.
Opp-4. **Orchu Kotaiah,** S/o **Venkata Swamy,** Occ: Police Constable - 936, 6th Battalion, Andhra Pradesh Special Police, Mangalagiri, Guntur District., Resident at D.No. 115-10-644, Srinivasa Colony, Nallapadu-522004, Guntur District.
Opp-6. **Meda Srinivasa Rao,** S/o **Nageswara Rao,** Occ: S.I. Taluk Police Station, Ongole City., resident at D.No. 3-110, Railway Station Road, Reddygudem-522412, Guntur District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే22-09-2023దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జలదంకి సురేష్ బాబు, బి.కాం., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 20 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City., Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Abdul Hafiz** and 4 Others ... Opponents.

Notice

To,
Opp-2. **Abdul Rahaman,** S/o **Abdul Waheed,** Occ: SC Teacher, Kolanukonda, Resident of D.No. 18-14-29, Syed Khan Street, Ponur Road, Guntur, Guntur District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే22-09-2023దికి** వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జలదంకి సురేష్ బాబు, బి.కాం., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి కోర్టులో.
ఐ.ఎ. 278/2022 ఓ.యస్. 52/2022

ప్రణీతా మినరల్స్, రిప్ బై మేనేజింగ్ పార్టనర్, గుడివాడ సుబ్బారావు ....వాది

వర్సెస్

కె.వి.రెడ్డి గ్రానైట్స్, రిప్ బై ప్రొప్రయిటర్ కేసారపు కమలేష్ కుమార్, తండ్రి : వెంకటేశ్వరరెడ్డి, వయస్సు 51 సం॥లు, S.No. 278/8, 347, 414 యల్లమంద గ్రామం, గురవాయపాలెం, నర్సరావుపేట, పల్నాడుజిల్లా ... ప్రతివాది

పై నెంబరు దావాలో వాది నగదు బాకీ వసూలు నిమిత్తం ప్రతివాది అయిన మీ మీద దావాను మరియు తీర్పుకు ముందు ఆస్తి జప్తు కొరకు పిటిషన్ ఐ.ఎ. 278/2022 దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మరియు పిటీషన్‌లో మీరు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ తీసుకోనందున శ్రీ కోర్టువారు దావా మరియు పిటీషన్ నోటీసులను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు జారీ చేసినారు. ది. 22-9-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు ప్రతివాది అయిన మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలియజేసుకోగలరు. లేనిచో మీ పరోక్షములో దావాను మరియు పిటీషన్‌ను తీర్మానించబడును.

వాయిదా: 22-9-2023

శ్రీ కళ్యాణం క్రిష్ణమూర్తి,
శ్రీమతి సాయిప్రవీణ్ కుమార్,
శ్రీ కె.ఆనంద్‌కుమార్,
న్యాయవాదులు, గుంటూరు.

గ్రోమోర్ సెంటర్లో రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

పరీక్షలకు మూడు మందుల నమూనాలు

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులోని గ్రోమోర్ సెంటర్‌లో మండల వ్యవసాయాధికారి దేవదాసు గురువారం తనిఖీ చేపట్టారు. నిల్వాలు, రిజిస్టర్లను పరిశీలించారు. మూడు పురుగుమందు నమూనాలను నాణ్యత పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. తనిఖీల్లో సురేష్, సుభాని పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డి.శివకుమారి

హామీ ఇచ్చిన అవే ఒత్తిళ్లు

ఆశా వర్కర్లతో జాబ్‌చార్ట్‌లో లేని పనులు

యూనియన్ దుర్గి మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - దుర్గి

ఆశా కార్యకర్తలతో ఇతర పనులు చేయించబోమని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హామీనిచ్చినా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఆశా వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివకుమారి అన్నారు. మండల కేంద్రమైన దుర్గిలో బుధవారం నిర్వహించిన ఆశాకార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్‌సిడి సర్వేలు, వ్యాక్సిన్ బాక్సులు మోయించడం, సచివాలయాల్లో సంతకాలు తదితరాలకు ఆశా కార్యకర్తల వర్క్‌చార్ట్‌లో లేవని అన్నారు. అయినా ఒత్తిడి తెచ్చిమరీ ఈ పనులు చేయిస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా రెండు నెల్ల కిందట ఆశా కార్యకర్తలు ధర్నా చేయగా అధికారులు హామీనిచ్చారని గుర్తు చేశారు. వారాంతపు సెలవులు లేకుండా నిత్యం పని చేయిస్తున్నారని, రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా లేవని అన్నారు. ఆశాలకు గ్రూపు ఇన్సూరెన్స్ చేయించాలని కోరారు. ఆన్‌లైన్ వర్క్ అంటూ పనిచేయని ఫోన్ ఇచ్చి 2జి సిమ్ములతో పని చేయమంటే ఆశలు ఇబ్బందులు పడుతున్నారని, మంచి ఫోన్‌తోపాటు 4జి సిమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫోన్లు పోయినందుకు ముగ్గురు కార్యకర్తలతో డబ్బులు వసూలు చేయించారని, వాటిని ఇప్పటికీ ఇవ్వలేదని అన్నారు. ఇదిలా ఉండగా రికార్డు వర్కు, ఆన్‌లైన్ వర్క్ రెండింటిలో ఏదో ఒకటే చేయించాలని, రికార్డు వర్క్ అయితే ఆ రికార్డులను ప్రభుత్వమే ఇవ్వాలని హర్యానాలో గతనెల 8వ తేదీ నుండి ఆందోళన చేస్తున్న ఆశాలపై అక్కడి ప్రభుత్వం లాఠీఛార్జీ చేయించడం దారుణమని ఖండించారు. అనంతరం యూనియన్ దుర్గి, ముటుకూరు పిహెచ్‌సిలు, దుర్గి మండలం కమిటీలను ఎన్నుకున్నారు. దుర్గి అధ్యక్షులుగా ఎం.ధనలక్ష్మి, కార్యదర్శిగా అంకమ్మ, ముటుకూరు అధ్యక్షులుగా ఎస్తేరు, కార్యదర్శిగా సిహెచ్ రమణ, మండలం అధ్యక్షులుగా సిహెచ్ రమణ, కార్యదర్శిగా ఎం.అంకమ్మ మరొక ముగ్గురు సభ్యులు ఎన్నికయ్యారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులె కె.చంద్రకళ, ఆశాలు పాల్గొన్నారు

ఆ చల్లని హస్తం.. వీధి కుక్కల నేస్తం..

ఓ వాహనం కింద పడి కుక్క చనిపోవడం, అది గ్రహించేలని ఆ కుక్క పిల్లల్లో రెండు పిల్లలు చనిపోయిన కుక్క చనుబాలను తాగేందుకు ప్రయత్నించి చివరికి పాలు రాక రెండ్రోజుల తర్వాత మృతి చెందడం గమనించిన ఆయన మనసు కకావికలమైంది. అప్పటి నుండి ఖర్చుకు వెరవకుండా వీధి కుక్కల సంరక్షణే ధ్యేయంగా జీవిస్తున్నారు..

- మనసును కలచివేసిన ఓ ప్రమాదం..
- గుండె కరిగి 12 ఏళ్లుగా సంరక్షణ కేంద్రం నిర్వహణ
- నెలకు రూ.80 వేలు వెచ్చించి ఆహార సదుపాయం

కుక్కల కోసం ఏర్పాటు చేసిన షెడ్డు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

సాధారణంగా ఎవరికైనా ఒకట్రెండు కుక్కలను పెంచుకోవడం అలవాటు. అయితే పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని బరంపేటకు చెందిన సుతారం చలమయ్య ప్రస్తుతం 70 వరకూ వీధి కుక్కలను సంరక్షిస్తున్నారు. ఇందుకుగాను నెలకు రూ.80 వేల వరకూ వెచ్చిస్తున్నారు. ఇదంతా ఎందుకు చేస్తున్నారని అడిగితే తన మనసును కదిలించిన ఘటనను గుర్తు చేసుకుంటున్నారు.

12 ఏళ్ల క్రితం తన ఇంటి సమీపంలో ఒ తల్లి కుక్క వాహనం కింద మృతి చెందగా దాని పిల్లలు తల్లి చనిపోయింది. ఇది గ్రహించలేని పిల్ల కుక్కలు రెండు చనిపోయిన తల్లి కుక్క చను మొనలు వదలకుండా పాలు తాగాలని ప్రయత్నించాయి. అలా రెండ్రోజులు గడిచాక రెండు పిల్లలూ ఆకలితో చనిపోయాయి. ఇది చూసిన చలమయ్య తీవ్రంగా కలత చెందారు. ఇంతలోగా మరో రెండు కుక్క పిల్లలు చర్మవ్యాధికి గురై అవస్థ పడడంతో అవికూడా చనిపోతాయేమోననే ఆందోళనతో వాటిని పశువైద్యుని వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించారు. బిస్కెట్లు, పాలు ఇవ్వడంతో రెండు వారాలకు అవి కోలుకున్నాయి. అప్పటి నుండి వీధి కుక్కల సంరక్షణకు చలమయ్య పూనుకున్నారు.

తన ఇంటి పరిసరాల్లోనే చిన్న షెడ్ వేసి 30 కుక్కలను సంరక్షించడం మొదలుపెట్టారు. అయితే వాటి అరుపుల వల్ల స్థానికులు ఇబ్బందులు పడి మున్సిపాల్టీకి ఫిర్యాదు చేయడంతో కుక్కలను పట్టణ శివారులోని వల్లప చెరువు ప్రాంతానికి చలమయ్య తరలించారు. అక్కడ కొంత భూమిని అద్దెకు తీసుకుని రూ.3 లక్షలతో షెడ్ నిర్మించారు. కొన్ని గదులు, వాటిలో ఫ్యాన్లు ఏర్పాటు చేసి 70 కుక్కలను అక్కడే సంరక్షిస్తున్నారు. వాటికి సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేయించారు. వాటికి ప్రతిరోజూ బిస్కెట్లు, పాలు, మాంసం, అన్నం ఏర్పాటు చేయడంతోపాటు వాటి సంరక్షణ బాధ్యతలు చూడడానికీ సహాయకులను జీతానికి ఏర్పాటు చేసుకున్నారు. ఇందుకుగాను నెలరకు రూ.80 వేల వరకూ వెచ్చిస్తున్నట్లు చలమయ్య చెబుతున్నారు.

వీటితోపాటు చలమయ్య తన నివాస ప్రాంతంలోని వీధి కుక్కలనూ ప్రేమగా చూస్తుంటారు. తాను ఎక్కడికి వెళ్లినా వచ్చేటప్పుడు కుక్కల కోసం బిస్కెట్లు తెస్తుంటారు. వాటిని తన ద్విచక్ర వాహనంలోనే పెట్టుకుని కుక్కలు కనిపించగానే వాటికి పెడుతుంటారు. అందుకే ఆయన ఇంటి నుండి బయటకు రాగానే ఆ ప్రాతంలోని వీధికుక్కలు ఆయన్ను చుట్టుముట్టి ప్రేమగా ముద్దాడతాయి. ఆయన వెళ్లేటప్పుడు వీధి చివరి వరకూ వచ్చి వీడ్కోలు పలుకుతాయి. మళ్లీ ఆయన వచ్చేవరకూ ఎదురు చూస్తుంటాయి. ఇంటి దగ్గర నుండి కుక్కల సంరక్షణ షెడ్‌కు వెళ్లే ప్రతి వీధిలోనూ నిత్యం ఇదే దృశ్యాలు కనిపిస్తాయి. వీధుల్లోని కుక్కలను జాగ్రత్తగా సంరక్షిస్తే అవి దొంగలబారి నుండి మనల్ని కాపాడతాయని, ఇళ్లల్లో మిగిలిన ఆహారాన్ని క్కులకు పెట్టాలని చలమయ్య సూచిస్తున్నారు.

రైతు పథకాలకు ఇకెవైసి ప్రామాణికం

- పంటలన్నింటినీ ఈ-క్రాప్‌లో నమోదు చేయాలి
- పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి మురళి

ఇకెవైసి, పంటల నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఐ. మురళి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఖరీఫ్‌లో రైతులు సాగుచేస్తున్న ప్రతి పంటనూ ఈ-పంట యాప్‌లో నమోదు చేయాలని సిబ్బందిని పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఐ.మురళి ఆదేశించారు. నరసరావుపేట మండలం పాలపాడులోని రైతు భరోసా కేంద్రాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ-క్రాప్ నమోదు తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ఈ-క్రాప్ నమోదు వల్ల రైతులకు ఎంతో ఉపయోగమన్నారు. ప్రకృతి విపత్తులు, తెగుళ్లతో పంట నష్టపోతే వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా ద్వారా పరిహారం అందుతుందని చెప్పారు. వడ్డీ లేకుండా పంట రుణాలు పొందొచ్చని, పంటను మద్దతు ధరకు అమ్ముకోవచ్చని, రైతు సంక్షేమ పథకాలు పొందొచ్చని వివరించారు. రైతులకు వివిధ పథకాల కింద లబ్ధి చేకూర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకెవైసిని ప్రామాణికంగా తీసుకుంటున్నాయని, రైతులంతా చేయించుకోవాలని సూచించారు. రైతు భరోసా, పిఎం కిసాన్ సొమ్ము బ్యాంక్ ఖాతాకు జమ కావాలంటే ఇకెవైసి తప్పనిసరన్నారు. కిసాన్ యాప్ ద్వారా రైతులు మొబైల్ ఫోన్ ద్వారా ఎక్కడి నుండైనా ఇకెవైసి చేయించుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి.నరేంద్రబాబు, ఎంఎఒ అరుణచంద్ర, ఎఇఒ కె.బ్రహ్మయ్య, బోస్, రైతులు పాల్గొన్నారు.

సిద్ధంగా భూ హక్కు పత్రాలు

ప్రజాశక్తి - యడ్లపాడు: జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంలో భాగంగా మండల కేంద్రమైన యడ్లపాడుకు చెందిన భూహక్కు పత్రాలు వీఆర్వో జయశ్రీ ఆధీనంలో ఉన్నాయి. సంబంధిత హక్కుపత్రాల కోసం భూ యజమానులు గ్రామ వాలంటీర్ వద్ద ఇకెవైసి చేయించుకుని పత్రాలను పొందాలని విఆర్ఒ కోరారు.

ఎస్టీ తండాలకు శ్మశాన స్థలాలు కేటాయించాలని ఆదేశం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

వెల్దుర్తి మండలం వజ్రాలతండా కాలనీలో రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ గురువారం పర్యటించారు. సుగాలి చెంచు కాలనీల్లోని నివాసితుల సమస్యలను తెలుసుకున్నారు. నీటి వసతి, శ్మశాన వాటికలు, విద్యుత్, ఉపాధి వంటి సమస్యలను స్థానికులు చెప్పారు. అనంతరం అధికారులతో శంకర్ నాయక్ సమీక్షించారు. శ్మశానం కోసం స్థలం కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నీరు, విద్యుత్, ఉపాధి సమస్యలనూ నెలలో పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి వరలక్ష్మి, తహసీల్దార్ వి.కోటేశ్వరరావు, ఎంపిడిఒ డి.ప్రసాదరావు, ఎంఇఒ కె.కాంతారావు, నాయకులు పాల్గొన్నారు.

ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - తెనాలి : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు నాలుగో విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కన్వీనర్ రావి చిన్న వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. అభ్యర్థులు ఈనెల 19 లోగా ఐటిఐ.ఎపి.జిఓవి. ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాల తెనాలి, గుంటూరు లలో ఈ నెల 19 లోగా ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫై చేయించుకో వాలన్నారు. వెరిఫికేషన్ పూర్తి చేయించుకున్న అభ్యర్థులు మాత్రమే ఈనెల 22న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఉదయం 9 గంటలకు, ప్రైవేట్ ఐటిఐ కళాశాలలో 23న ఉదయం 9 గంటలకుకౌన్సిలింగ్‌నకు హాజరు కావాలన్నారు. వివరాలకు9347795839, 90144 91772 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఎల్ఐసి మరింత శక్తివంతం కావాలి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న మల్లిఖార్జున ప్రసాద్

దేశ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వరంగ బీమా సంస్థ మరింత శక్తివంతం కావాలని, అధికారులు, ఉద్యోగులు ఏజెంట్లు సంఘటితంగా కృషి చేస్తూ సంస్థ అభ్యున్నతికి అకుంఠిత దీక్షతో పనిచేయాలని హిందూ కాలేజి ప్రిన్సిపాల్ పి.మల్లిఖార్జునప్రసాద్ అన్నారు. అరండల్‌పేట 4వ లైనులో ఎల్ఐసి కార్యాలయంలో జరిగిన వారోత్సవాల ముగింపు సభలో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. వివిధ పోటీలలోని విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. సభకు సీనియర్ బ్రాంచి మేనేజర్ జి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మల్లిఖార్జున ప్రసాద్ మాట్లాడుతూ 24 ప్రైవేటు కంపెనీలతో పోటీ పడుతున్న ఎల్ఐసి తన పాలసీదారులకు మరింత ఉత్తమ సేవలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ బి.రవీంద్ర, అధికారులు పి.వి.ఎల్.ఎన్.ప్రసాద్, డి.సుమ, ఆర్.వి.ఎస్ శ్రీనివాస్, జె.రాజేంద్రప్రసాద్, ఎ.శంకరరావు, ఎ.ఉషాబాల తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్సీలు

సెయింట్ ఆన్స్ ప్రిన్సిపల్‌కు అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర సమైఖ్య ప్రైవేటు లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏసీ కాలేజిలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఉత్తమ ప్రిన్సిపాల్‌గా సెయింట్ ఆన్స్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ కులంధై ట్రీజా అవార్డు అందుకున్నారు. ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, లేళ్ల అప్పిరెడ్డి, ఏసీ కాలేజి ప్రిన్సిపాల్ మోజెస్ కులంధై ట్రీజాను ఘనంగా సత్కరించి, జ్ఞాపిక అందజేశారు.

సీనియర్ వైద్యుల అలసత్వంపై అసంతృప్తి

రోగుల ప్రాణాలను కాపాడండి : సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర విభాగం లో గత రాత్రి మూడు గంటల పాటు వేచి ఉన్నా, సీనియర్ రెసిడెంట్ వైద్యులు విధుల్లో కనిపించలేదని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం హెచ్ఒడిల తో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులను, వైద్య సిబ్బందిని పెద్ద ఎత్తున నియమిస్తుందని చెప్పారు. ప్రభుత్వ ఆశయాలకు తగ్గట్టుగా చావు బ్రతుకుల మధ్య ఆసుపత్రి కి వచ్చిన రోగులను బ్రతికించడం కోసం వైద్యులు పని చేయాలన్నారు. త్వరలో తొమ్మిది మంది సీనియర్ రెసిడెంట్ వైద్యులు వస్తున్నారని చెప్పారు. ఇప్పటికే ముగ్గురు చేరారాని వారిని వివిధ విభాగలకు కేటాయి స్తామన్నారు. గత రాత్రి క్యాజువాల్టి కి వెళ్ళినప్పుడు సీనియర్ రెసిడెంట్ వైద్యులు కనిపించక పోవడం పై ఆయన అసంతప్తి వ్యక్తం చేశారు. మరోసారి ఆలా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమం లో డిప్యూటీ సూపరింటెం డెంట్ లు డాక్టర్ డి ఎస్ ఎస్ శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ గోవిందా నాయక్, సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశ సజని, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తాం

ప్రభుత్వ ఆసుపత్రి లో పారిశుధ్య వ్యవస్థ ను మెరుగు పరుస్తామని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. మానసిక వైద్య విభాగం సమీపంలో గురువారం రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ కాల్వకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రి లో గత పదేళ్ల నుంచి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం తో రోగులు వారి సహాయకులు ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రభుత్వం కేటాయించిన నిధులతో అభివద్ది పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. రానున్న రోజులలో ఆసుపత్రి వాతావరణాన్ని పరిశుభ్రత ఉండే విధంగా చేస్తామని ఆయన చెప్పారు.

వరి పొలాన్ని పరిశీలించిన ఏవో

ప్రజాశక్తి - తెనాలి

మండల పరిధిలోని సంఘం జాగర్లమూడి, అంగలకుదురు, గుడివాడ గ్రామాలలో వరి పొలాలను గురువారం మండల వ్యవసాయ అధికారి జి.ప్రేమ్ సాగర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలస్యంగా వెద పద్ధతిలో సాగు చేస్తున్న వరి మరింత ఆలస్యంగా దిగుబడికి సిద్ధమవుతుందన్నారు. వరిలో అక్కడక్కడ జింకు దాతు లోపాలను గుర్తించామన్నారు. అలాగే వరి ఆకుకు ఇరువైపులా తుప్పురంగు మచ్చలను గుర్తించినట్లు చెప్పారు. వాటికి పిచికారి విధానాన్ని, పిచికారి చేయాల్సిన మందుల పరిమాణాన్ని ఆయన సూచించారు. దాదాపు 17వేల ఎకరాలలో వరితోపాటు ఇతర పంటలు రైతులు సాగు చేస్తున్నారని, సాగుదారులు ఈక్రాప్ నమోదు ఆర్‌బికెల ద్వారా చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఈఒ జి మోహన్, విఎఎలు ఉన్నారు.

జిల్లాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చిన్నారులతో స్కూల్ డైరెక్టర్

సెయింట్ ప్యాట్రిక్స్‌లో

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లాలాపేటలోని సెయింట్ ప్యాట్రిక్స్ హైస్కూల్లో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ పి.సాయిబాబు జ్యోతి ప్రజ్వలనతో వేడుకలు ప్రారంభించారు. చిన్నారులు కృష్ణుడు, రాధా, గోపిక వేషధారణలతో నృత్యాలు చేస్తూ అలరించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాలాభిషేకం లో కొత్త సుబ్రహ్మణ్యం దంపతులు

కుమార్ పంప్స్‌లో

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక సుల్తానాబాద్ ఇండస్ట్రియల్ ఎస్టేట్లోని కుమార్ పంప్స్ సంస్థ ఆవరణలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. రాధాకృష్ణుల విగ్రహాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం దంపతులు పాలాభిషేకం నిర్వహించారు. ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమాలు జరిపించారు. కార్యక్రమంలో కుమార్ సంస్థ లోని వివిధ విభాగాల సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు సింహాగౌరదాస్, ప్రియా దాస్ పూజాభిషేక కార్యక్రమాలు జరిపించారు.

పొన్నూరు వేదా స్కూలులో

శ్రీవేద హైస్కూల్‌లో

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలోని శ్రీ వేద హై స్కూల్‌లో గురువారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు శ్రీకష్ణుని వేషధారణలో గోపికల కోలాట ప్రదర్శన నిర్వహించారు. విద్యారంగా ప్రాంగణంలో విద్యార్థులు కలసి ఉట్టిగొట్టే కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. సంస్థ డైరెక్టర్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీకష్ణుని నుంచి నేర్చుకోవలసిన నీతి పెద్దలతో మర్యాదగా ఉండాలని తోటి వారితో స్నేహభావంతో మెలగాలని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలోసంస్థ ప్రిన్సిపల్ అంబటి ఏడుకొండలు , అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభిస్తున్న సురేష్ కుమార్

తెనాలిలో కృష్ణాష్టమి

ప్రజాశక్తి- తెనాలి

కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలలో వైసిపి తాడికొం డ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పాల్గొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని కృష్ణుడి గుడి వద్ద మేడి బోయిన గంగా యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పట్టణ ప్రజలకు కష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి, నాయకులు బచ్చునబోయిన శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ నల్లగొర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కన్న హైస్కూల్లో

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక రైలుపేటలోని కన్న ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కన్న మాస్టారు మాట్లాడుతూ కృష్ణాష్టమి పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని, విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాల్ని చాటి చెప్పటం మనం బాధ్యతని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టే కార్యక్రమం సందడిగా సాగింది.

ఇస్కాన్ టెంపుల్‌లో

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక శ్యామలా నగర్, ఇస్కాన్ టెంపుల్‌లో జనచైతన్య హౌసింగ్ ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన చెందిన మాదల రత్నగిరిబాబు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాదల శకుంతల, మాదల సుధాకర్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పెనుమాకలో అన్నదానం

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాకలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూడు వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, కార్యదర్శి కొల్లి శేషు, కాట్రగడ్డ మధుసూదనరావు, ఎ.సత్య, జానీఖాన్, శ్రీనివాస రావు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న పురందేశ్వరి

దేశానికి భారత్ పేరు తప్పులేదు

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

భారత్ అనే పేరు మన రాజ్యాంగంలోనే ఉందని, దేశానికి భారత్ పేరు పెట్టుకోవడం తప్పులేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలోని సాయిబాబా మందిరంలో గురువారం కృష్ణాష్టమి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. మన మూలాల్లోనే భారత్ అని ఉందని, మన మూలాల్లోకి మనం తిరిగి వెళ్ళటం తప్పేమీకాదని దేశానికి భారత్ పేరు పెట్టుకోవడం తప్పు లేదని పురందేశ్వరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగ భూషణం, బీజేపీ గుంటూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ, బీజేపీ నాయకులు ఆలయ సెక్రెటరీ పాతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నకరికల్లులో ట్రైనీ కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ గురువారం పర్యటించారు. క్లాస్ మిత్రలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం ఎస్టీ కాలనీలో పర్యటించి పారిశుధ్యంపై పరిశీలించారు. ఇందిరమ్మ కాలనీలోని నాడు-నేడు పనులు పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు భరోసా కేంద్రం, అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. ట్రైనీ కలెక్టర్ వెంట ఇఒపిఆర్‌డి గిరిధర్, సర్పంచ్ పి.అంజమ్మ, పంచాయతీ కార్యదర్శి భావనారాయణ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



సిసి రోడ్డు నిర్మించాలని దీక్ష

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులోని మెయిన్ రోడ్‌లోని హుస్సేన్ వైద్యశాల వద్ద నుండి శివాపురం తండాకు వెళ్లే సిసి రోడ్డును నిర్మించాలని జనసేన మండల అధ్యక్షులు తాడువాయి లక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నిరాహార దీక్ష చేశారు. ఎన్నికల హామీలలో అంబటి రాంబాబు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలన్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని తెలిపారు. కార్యక్రమంలో ఎన్.నాగేశ్వరావు, కె.రామకృష్ణ, ఎం.రాజ్యలక్ష్మి, జగన్, టి.శీను, సైదయ్య, షేక్ రఫీ ఎం.మహాలక్ష్మి పాల్గొన్నారు.

రూ.8.47 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలో ఇప్పటి వరకు రూ.8.47 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు పంచాయతీరాజ్ డిఇ పాశం శ్రీనివాసరెడ్డి, సర్పంచి పుష్పవతి రామయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతూ మూడు సచివాలయాలు, రెండు ఆర్బికేలు, రెండు క్లినిక్‌లు, రెండు పాల కేంద్రాలు, 14 సీసీ రోడ్లు, రూ.15 లక్షలు ఎంపీ నిధులతో రోడ్లు, రూ.30 లక్షల జెడ్పీ నిధులతో గ్రావెల్ రోడ్లు, రూ.1.70 కోట్లతో షాదిఖానా, చర్చిలు, కళ్యాణ మండపాలు నిర్మించినట్లు చెప్పారు.

నిరంతర నిఘా కోసం సిసి కెమెరాలు

ప్రజాశక్తి-ఈపూరు

సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా పెట్టినట్లు ఎస్ఐ షేక్ మహమ్మద్ ఫిరోజ్ చెప్పారు. మండలంలోని కొండ్రముట్ల జంక్షన్, అంగలూరు, బొమ్మరాజుపల్లి గ్రామాల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశామని, మిగిలిన ప్రాంతాలో అవసరమైన చోట కెమెరాలను త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ప్రచారంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు కె హనుమంత్‌రెడ్డి

పెరిగిన ధరలతో పేదల బతుకు భారం

ప్రజాశక్తి-ఈపూరు

బిజెపి పాలనలో పెరిగిన ధరలతో పేదల జీవనం భారంగా మారిందని సిపిఎం నాయకులు కె.హనుమంత్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమరభేరిలో భాగంగా మండల కేంద్రమైన ఈపూరులో గురువారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హనుమంతురెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ శక్తుల లాభాల కోసం జనంపై కేంద్ర ప్రభుత్వం భారాలు మోపుతోందని, అదే విధానాలను రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వమూ అమలు చేస్తోందని మండిపడ్డారు. జగన్ పాలనలో ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. వ్యవసాయానికి విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెడతామంటున్నారని విమర్శించారు ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అని చెప్పి ఉచిత విద్యుత్‌కు ఎగనామం పెడుతున్నారన్నారు. సామాన్యులు కొనలేని విధంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ విద్యుత్ చార్జీలు రోజు రోజుకి పెరుగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. నిరుద్యోగం పెరిగిందని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె శివరామ కృష్ణ, షేక్ మస్తాన్‌బి, ఎం.దేవసహాయం, దేవతి, మెహర్, స్వరాజ్ పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రణాళికలు సిద్ధం చేయాలి

అధికారులతో సమీక్షలో పల్నాడు జెసి ఆదేశం

సమీక్షలో మాట్లాడుతున్న జెసి శ్యామ్‌ప్రసాద్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వచ్చే నెల 1 నుండి ప్రారంభించనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఆదేశించారు. ఈ మేరకు డివిజన్, మండల స్థాయి అధికారులతో జెసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రజలందరితోనూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సిటిజన్ యాప్‌ను డౌన్లోడ్ చేయించాలని, ప్రతి గ్రామంలో పూర్తి సర్వే నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించాలని చెప్పారు. మరుగుదొడ్లు నిర్వహణ, వైద్య సదుపాయాల కల్పన, టెస్టింగ్ కిట్లు, విద్యుత్ సరఫరా తదితర అంశాలను తప్పకుండా పరీక్షించాలన్నారు. ఆశా వర్కర్లకు శిక్షణ తరగతులు నిర్వహించాలని చెప్పారు. ఈ- ఆఫీస్‌ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని చెప్పారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేయాలన్నారు. స్వమిత్వ, ప్రధానమంత్రి కిసాన్ ల్యాండ్ లింకేజీ కార్యక్రమాన్ని మరింత పురోగతిలోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

ఆలయాల్లో హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని వివిధ ఆలయాల్లో హుండీలను గురువారం లెక్కించినట్లు సత్తెనపల్లి ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ లీలావతి తెలిపారు. సత్రశాల శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ హుండీ ద్వారా రూ.85,727, రెంటచింతలలోని శివాలయం హుండీ ద్వారా రూ.22,170 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. లెక్కింపును ఎండోమెంట్ ఈవో రామిరెడ్డి, ఆలయ చైర్మన్ బి.బ్రహ్మారెడ్డి, పల్లెర్ల లక్ష్మారెడ్డి, పూజారి శర్మ పర్యవేక్షించారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - అమరావతి, సత్తెనపల్లి రూరల్

మండలంలోని పొందుగల గ్రామంలోని గాయత్రి తీర్థం, శ్రీ రామకృష్ణ శాంతి ఆశ్రమం ఆధ్వర్యంలో గురువారం జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని సీనియర్ న్యాయవాది, రాజుపాలెం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పూజల కోటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ఉట్టి కొట్టారు. టిడిపి పట్టణ అధ్యక్షులు. రామకృష్ణ, నాయకులు వై.రామస్వామి, ఎ.చిన బాబు పాల్గొన్నారు.

కషాయాల వినియోగ విధానంపై అవగాహన కల్పిస్తున్న అమల కుమారి తదితరులు

ఎకరం పొలంలో అనేక పంటల సాగు

ప్రజాశక్తి - యడ్లపాడు

ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు సాగు చేస్తున్న రైతులు అంతర పంటల సాగు చేయటం వల్ల ఖర్చు తగ్గడంతో పాటు అదనపు ఆదాయం పొందొచ్చని ప్రకృతి వ్యవసాయం పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి అన్నారు. మండలంలోని చెంఘీజ్‌ఖాన్‌పేటకు చెందిన రైతు నరసింహారావు ప్రకృథి విధానంలో సాగు చేస్తున్న పంటలను గురువారం పరిశీలించారు. ఎకరంలో ప్రధాన పంటగా పత్తితో పాటు మునగ, చిక్కుడు, కంది, బంతి, వంగ, క్యారెట్ బీట్‌రూట్, ముల్లంగి, పంటల మధ్య భాగంలో తోటకూర, పాలకూర చుక్కకూర, ఆకుకూరలు, మిరప బంతి ఆముదం గట్ల చుట్టు రక్షణ పంటగా జొన్న సజ్జ, తీగజాతైన దోస, బీర, బెండ, చిక్కుడు టమాట, కంది పంటలను వేశారని చెప్పారు. అనేక పంటలు వేసి సేంద్రియ పద్ధతుల్లో సాగు చేయటం వల్ల ఎకరంలోనే ఐదెకరాల ద్వారా వచ్చే ఆదాయం పొందొచ్చని అన్నారు. ఏడాది పొడవునా ఆదాయం లభిస్తుందని, భూసారమూ మెరుగు పడుతుందని వివరించారు. కార్యక్రమంలో మోడల్ మేకర్ నరసింహారావు, డిపిపి భవాని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా మాట్లాడాలని మంత్రికి వినతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

ఎస్సీల వర్గీకరణకు మద్దతుగా ఈనెల 18 నుండి 22 వరకు జరగనున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో వైసిపి ఎంపీలు మాట్లాడేలా కృషి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు ఎంఆర్‌పిఎస్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. సత్తెనపల్లిలోని కార్యాలయంలో మంత్రిని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం.నాగరాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ గురువారం కలిశారు. పార్టీ పెద్దలతో మాట్లాడి మాదిగలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.నాగరాజు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణఖు అనుకూలంగా సిఎం జగన్ పలుమార్లు మాట్లాడారని, కడపలో జరిగిన వైసిపి తొలి ప్లీనరీలో వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేశారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి కడప ఎంపీగా ఉన్నప్పుడు అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు లేఖ రాశారన్నారు. కార్యక్రమంలో నాయకులు సిహెచ్.జయపాల్, జె.నరసింగరావు మాదిగ, కోటేశ్వరావు మాదిగ, శ్రీను, అశోక్ పాల్గొన్నారు.

ఎస్ఐ దేహదారుఢ్య పరీక్షలు

వర్షంతో వాయిదా

ప్రజాశక్తి - గుంటూరు సిటీ

ఈనెల7తేదీన గురువారం గుంటూరు రేంజ్ పరిధిలో జరగవలసిన యస్.ఐ దేహదారుఢ్య పరీక్షలు వర్షం కారణంగా 21వ తేదీకి వాయిదా వేసినట్లు గుంటూరు రేంజ్ ఐజి పాల్ రాజు ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు దీనిని గమనించి 21వ తేదీన గుంటూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే దేహదారుఢ్య పరీక్షలకు హాజరుకావాలని తెలిపారు.

తుళ్లూరులో

1360వ రోజుకు రాజధాని దీక్షలు

ప్రజాశక్తి - తుళ్లూరు : రాష్ట్రాభివృద్ధికి అమరావతి నిర్మాణం దోహద పడుతుందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని రైతులు కోరారు.పాలకులు కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాలే తప్ప కూల్చడం కాదని హితవు పలికారు.కోర్టు తీర్పు ను గౌరవించాలని,రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ రాజధాని రైతులు,రైతు కూలీలు, మహిళలు చేస్తున్న దీక్షలు గురువారంతో 1360 వ రోజుకు చేరాయి. తుళ్లూరు,అనంతవరం, నెక్కల్లు,వెంకటపాలెం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి.ఇప్పటికైనా వివాదాలకు స్వస్తి పలికి రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతే నని ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు.అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి బిల్డ్ అమరావతి - సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు.

ప్రమాదాల రహదారి

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని సాయిబాబాగుడి వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. మంగళగిరి నుంచి వచ్చే వాహనాలు పట్టణంలోకి రావాలంటే సాయిబాబా గుడి దాటిన తరువాత లెఫ్ట్ నుంచి రైట్ తీసుకుని మంగళగిరి పాత జాతీయ రహదారి దాటాల్సి ఉంది. ఇక్కడ మలుపు కూడా ఉంది. నిత్యం ఈ ప్రాంతంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. తీవ్ర గాయాలపాలైన వారి సంఖ్య లెక్కకు మించి ఉంటుంది. తాడేపల్లి పట్టణంలోకి వచ్చే ప్రధాన ఈ మార్గంలో పాత జాతీయ రహదారిపై ఇరువైపులా పది మీటర్ల దూరంలో భారీకేడ్లు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు నివారించవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అంతే కాకుండా మలుపు ఉన్నట్లు సూచించే హెచ్చరిక బోర్డులతో పాటు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తాడేపల్లి పట్టణ పోలీసులు దీనిపై తక్షణమే దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

చర్మకారులు, డప్పు కళాకారుల ప్రదర్శన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పెన్షనర్స్ హోమ్ లో నియోజకవర్గంలోని చర్మకారులు, డప్పు కళాకారుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ చర్మకార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం చర్మకారులు, డప్పు కళాకారుల సమావేశం జరిగింది. సమావేశంలో సమస్యలపై నాయకులు చర్చించారు. ప్రభుత్వం నుండి రుణాలు ఏ విధంగా పొందాలి అనే అంశంపై చర్మకారులు, డప్పు కళాకారులకు అవగాహన కల్పించారు. అనంతరం నగరంలో చర్మ కారులు, డప్పు కళాకారులు ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ సెంటర్, కొత్త బస్టాండ్ సెంటర్లలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్ష కార్యదర్శులు బుల్లా రాజారావు, దున్న నాగయ్య, గుంటూరు, కష్ణా జిల్లాల చర్మకార సంక్షేమ సంఘం నాయకులు శ్రీమతి ప్రశాంతి, బుల్లా త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

28వ డివిజన్‌లో ఎమ్మెల్యే గిరధర్ పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ గురువారం 28వ డివిజన్‌లోని ఎన్‌జిజిఒ కాలనీలో పర్యటించారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, మురుగునీరు సైడ్‌డ్రైన్స్ సరిగ్గా లేకపోవటం వలన స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్‌లో రూ.5.63 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు టెండర్ దశలో ఉన్నాయని, అతి త్వరలో ఆయా పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ డివిజన్ పరిధిలో గడిచిన కాలంలో రూ.7 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి , వేరువా నర్సిరెడ్డి, దాసరి రమేష్, వేరువా శివ శంకర్, రమణారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకాగ్రత అవసరం

ప్రజాశక్తి -మంగళగిరి

విద్యార్థులు ఏకాగ్రతగా తమ మైండ్‌ను ఉపయోగిస్తే ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారని ప్రఖ్యాత సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. గురువారం మంగళగిరి సీకే జూనియర్ కాలేజీ ఆడిటోరియంలో విద్యార్థులకు మోటివేషన్ క్లాసు చెప్పారు. కార్యక్రమానికి మొదటిగా ధ్యాన గురువు ఆకురాతి శంకర్రావు విద్యార్థులకు ధ్యానం చేసే విధానాన్ని నేర్పించారు. అనంతరం కళాశాల సెక్రెటరీ జంజనం పాండురంగారావు గారు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావుని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మానవ వికాస మండలి అధ్యక్షులు రేఖా కృష్ణార్జునరావు, మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్ గుత్తికొండ ధనంజయరావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు శుభ్రంగా ఉంచుకోవాలి : కమిషనర్

ప్రజాశక్తి - తెనాలి : పట్టణంలో ఖాళీగా ఉన్న నివేశన స్థలాలపై వాటి యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ ఎం జస్వంతరావు హెచ్చరించారు. పిచ్చి చెట్లు పెరగడం, లోతట్టు ప్రాంతాలైతే వర్షపు నీరు చేరి దుర్గంధం వెదజల్లడం, పందులు, జలచరాలు సంచారం పెరిగిపోతుందని, ఇది స్థానికులకు తీవ్ర ఇబ్బందికర పరిణామంగా చెప్పారు. కాళీ స్థలాల యజమానులు తక్షణమే స్పందించి వాటిని అవసరమైన మేరకు మెరకలు తోలించి, పిచ్చి చెట్లను తొలగించి శుభ్రం చేయించాలన్నారు. లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఆవులను రోడ్లపై వదలకూడదని, యజమానులు వాటిని వారి ప్రాంగణాల్లోనే బంధించాలన్నారు . వీటిపై పట్టణ ప్రజల నుంచి ఫిర్యాదులు ఉన్నాయని, తగుజాగ్రత్తలు తీసుకొని ఎడల ఆవులను శ్రీశైలం గోశాలకు తరలించి, యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు.

వాగుల మరమ్మతులు పట్టని అధికారులు

అధిక వర్షాలతో రాజధానికి నిలిచిపోతున్న రాకపోకలు - నీట మునుగుతున్న పంట పొలాలు

ప్రజాశక్తి - తుళ్లూరు

పెదపరిమిలోని కోటేళ్ళ వాగు పొంగి లో లెవెల్ చప్టాపై ప్రవహిస్తున్న నీళ్లు

దశాబ్దాల తరబడి వాగుల అభివద్ధిని పాలకులు గాలికొదిలేశారని ప్రజలు వాపోతున్నారు.మండలంలోని పెదపరిమి దగ్గర కోటేళ్ళవాగు,పెదపరిమి - నెక్కల్లు మధ్య చీకటి వాగు, మోతడక వాగు,పె దపరిమి - నీరుకొండ మధ్య వాగులు అధిక వర్షాలతో పొంగి పొర్లుతుంటాయి.వాగులు పైన నిర్మించిన లో లెవెల్ ఛప్టా ల మీదుగా వరద నీరు రోజుల తరబడి ప్రవహిస్తుంది.దీంతో రవాణా వ్యవస్థ స్తంభించడంతో పాటు పంట పొలాలు నీట మునిగి పోతున్నాయి.వరద ఉధతి ఎక్కువగా ఉన్న సమయంలో వాగులు దాటుతుండగా ప్రాణ నష్టం సంభవించిన ఉదంతాలు కూడా ఉన్నాయి. ప్రాణ,పంట నష్టం జరుగుతున్నా వాగుల అభివద్ధి మాత్రం జరగడంలేదని ప్రజలు వాపోతున్నారు.వాగుల పై ఉన్న లో లెవెల్ ఛప్టా లను హై లెవెల్ ఛప్టా లుగా అభివద్ధి చేస్తామని గతేడాది స్థానిక ఎమ్మెల్యే వుండవల్లి శ్రీదేవి చెప్పారు.అయినా నేటివరకు ఆ దిశగా చర్యలు చేపట్టలేదని స్థానికులు అంటున్నారు.వాగులు పొంగి పంట చేలు ముంపుకు గురై నష్టపోతే అరకొర నష్ట పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం మినహా శాశ్వత ప్రాతిపదికన వాగులను అభివద్ధి చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధిక వర్షాలతో తాడికొండ మండలం లోని లాం వద్ద ఉన్న వాగు,పెదపరిమి లోని కోటేళ్ళ వాగులు పొంగి నీరు ప్రధాన రహదారిపై గుండా ప్రవహించడంతో రాజధానికి రాకపోకలు నిలిచి పోతుంటాయి.గుంటూరు పరిసర ప్రాంతాల నుంచి సచివాలయం,హైకోర్టుకు సొంత వాహనాలలో, బస్సుల్లో ఉద్యోగులు,సిబ్బంది రాకపోకలు సాగిస్తారు. అధిక వర్షాలతో వాగులు పొంగి ప్రవహిస్తే రాకపోకలకు వీలు లేకుండా పోతోంది.ప్రభుత్వం స్పందించి

రాష్ట్ర భవిష్యత్తుకు యువత ఓటు కీలకం

జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - తెనాలి

రాష్ట్ర భవిష్యత్తును దిశ నిర్దేశం చేసేది యువతేనని, రానున్న ఎన్నికలలో యువత ఓటే కీలకమని జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. తెనాలి కొత్తపేటలోని జనసేన కార్యాలయంలో గురువారం వివిధ కళాశాలల విద్యార్థులతో కలిసి ఆయన ఓటరు క్యాంపెయిన్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతు ఈ సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో నాలుగు లక్షల మంది యువత కొత్త ఓటర్లుగా నమోదు అయ్యారని, వారంతా తమ మొదటి ఓటును యువత మేలుకోరే జనసేన పార్టీకే వేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వారిలో చైతన్యం నింపేలా జనసేన పార్టీ రాష్ట్ర వ్యాప్త క్యాంపెయిన్ ను 'మై ఫస్ట్ ఓట్ టు జనసేన' నినాదంతో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ప్రస్తావిస్తూ జగన్ ప్రభుత్వం గద్ద దిగటం ఖాయమన్నారు. ప్రజలకూ చేరువగా ఉండే సోషల్ మీడియాలో మాట్లాడితేనే టిడిపి నాయకులపై భయంకర సెక్షన్లు పెడ్తున్నారని, ఇదే పరిస్థితి తమకు భీమవరం, వైజాగ్‌లలో ఎదురయ్యిందని, ఇది సరైనది కాదన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, మాజీ కౌన్సిలర్లు హరిదాసు గౌరీ శంకర్, షేక్ జాకీర్ హుస్సేన్, జనసేన నాయకులు పసుపులేటి మురళీకష్ణ, తెనాలి, కొల్లిపర మండల అధ్యక్షులు దివ్వెలమధుబాబు యర్రు వెంకయ్య నాయుడు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులకు ఊతమిస్తున్న మోడీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దేశంలో మతోన్మద శక్తులకు ఊతం ఇచ్చే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్నారని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి ఆరోపించారు. స్థానిక లాలాపేట గాంధీ విగ్రహం వద్ద గురువారం రాత్రి జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు రాహుల్ గాంధీ గత ఏడాది చేపట్టిన భారత్ జోడో యాత్రకు ఏడాది పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు పాదయాత్ర, ర్యాలీ నిర్వహించారు. నగరంలో ని కన్యకాపరమేశ్వరి గుడి దగ్గర నుండి పూల కోట్లు, లాలాపేట పోలిస్ స్టేషన్ మీదుగా, మూర్తి ఫ్యాషన్, యక్బల్ మసీదు వరకు పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మస్తాన్ వలి మాట్లాడుతూ మణిపూర్‌లో హింసాకాండను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని చెప్పారు. ఇండియా స్థానంలో భారత్‌ని పేరు మార్చడం వెనుక ప్రజల దృష్టిని మరల్చేందుకు వేసిన ఎత్తుగడగా అభివర్ణించారు. ఏఐసిసి కార్యదర్శి ఉషాకుమారి, పార్టీ జిల్లా అధ్యక్షులు లింగం శేట్టి ఈశ్వర రావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్, ఉడా మాజీ ఛైర్మన్ వణుకూరి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు షేక్‌సలీం, జక్కా శ్రీనివాసు, చిలక విజయ్, చందు సాంబశివరావు, సురేష్, మద్ది జగన్

మోహన్ రెడ్డి, మద్ది శ్రీనివాస్, పవన్ తేజా, అంబటి రత్తయ్య, జవహర్ బాబు, రామక్రిష్ణ, సయ్యద్ జాని గోల్డ్, సుంకర నాని, కరీం తదితరులు పాల్గొన్నారు.

టిఫిన్ బండ్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

కోగంటి సాంబశివరావు జ్ఞాపకార్థం వారి మనవరాలు కోగంటి అనన్య గురువారం మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో చిరు వ్యాపారులకు తోపుడుబండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దం మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుండి నారా లోకేష్ భారీ మెజార్టీతో గెలిపించడానికి టిడిపి కార్యకర్తలు కషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డి రాజు, డాక్టర్ ఎం వెంకటేశ్వరావు, కే అంకమ్మరావు, బి కోటేశ్వరరావు, జి రాఘవ, ఎన్ రామకష్ణ పాల్గొన్నారు.

కళ్లం కాలేజీలో డిజిటల్ ఇంజినీరింగ్‌పై అతిథి ఉపన్యాసం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు శివారులో ఉన్న కళ్ళం ఇంజినీరింగ్ కాలేజిలో గురువారం విద్యార్థులకు డిజిటల్ ఇంజినీరింగ్ ఆవశ్యకత అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ - నాస్కామ్, హైదరాబాద్‌కు చెందిన రీసెర్చ్ ఇంజినీరింగ్ విభాగ డిప్యూటీ డైరెక్టర్ సతీష్ దాట్ల విచ్చేసి బీటెక్ మొదటి సంవత్సరం అభ్యసిస్తున్న విద్యార్థులకు అతిథి ఉపన్యాసం చేశారు.

మాట్లాడుతున్న సతీష్ దాట్ల

ప్రస్తుత సాంకేతిక పోటీ ప్రపంచంలో విద్యతో పాటు, ఉపాధి కొరకు వివిధ స్కిల్ ఆధారిత కోర్సులను అభ్యసించడం ద్వారా, ఇంటర్న్‌షిప్ ఆధారిత ఉపాధి పొందవచ్చన్నారు. కళ్ళం ఇంజినీరింగ్ కళాశాల తమ 4 ఏళ్ల ఇంజినీరింగ్ కోర్సులలో ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్-నాస్కామ్ వారికి సంబంధించిన వివిధ సర్టిఫైడ్ కోర్సులను ప్రవేశపెట్టాలని తద్వారా ఉపాధి, నైపుణ్యాలను పెంచుకోవచ్చని కళాశాల ఉపాధి కల్పనాధికారి డాక్టర్ పీ యల్ మాధవ రావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ యం.ఉమాశంకరరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి సతీష్ దాట్లను సత్కరించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న జిఎంసి సిబ్బంది

పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి-గుంటూరు

స్వచ్ఛ వాయుసర్వేక్షణ్‌లో భాగంగా నగరపాలక సంస్థ గుంటూరు నగరంలో మొక్కల పెంపకం, పర్యావరణ హిత కార్యక్రమాలకు నగర ప్రజలు సహకరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి కోరారు. కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం నగరపాలక సంస్థ అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు ఇంటర్నేషనల్ డే ఆఫ్ క్లీన్ ఎయిర్ ఫర్ బ్లూ స్కైస్‌లో భాగంగా స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌పై జిఎంసి ప్రధాన కార్యాలయం నుండి హిందూ కాలేజీ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.ఈ. కొండారెడ్డి మాట్లాడుతూ నగరంలో వాయు స్వచ్ఛతకు నగరపాలక సంస్థ నుండి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే వార్డ్ సచివాలయాల వారీగా మొక్కల పెంపకంపై కార్యదర్శులకు కార్యాచరణ ప్రణాళిక కేటాయించామన్నారు. పరిశుభ్రమైన గాలి ప్రజారోగ్యానికి, ప్రశాంత వాతావరణానికి దోహదం చేస్తుందన్నారు. నగరపాలక సంస్థ వాయు కాలుష్యాన్ని నియంత్రించే కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య విభాగంలో ఇంటింటి చెత్త సేకరణకు ఈ-ఆటోలను అందుబాటులోకి తెచ్చిందని, త్వరలో నగరంలోని అన్ని వార్డ్ సచివాలయాలకు ఈ-ఆటోలు వస్తాయన్నారు. ర్యాలిలో సిఎంఓహెచ్ డాక్టర్ విజయలక్ష్మి, ఎంహెచ్‌ఓ డాక్టర్ భానుప్రకాష్, డిఈఈ మధు, ఏఈ దుర్గాప్రసాద్, సచివాలయ కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ బత్తుల పద్మావతి

ప్రజాశక్తి - మాచర్ల

బత్తుల పద్మావతిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే పిన్నెల్లి తదితరులు

బాల్య వివాహాల పై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని దాని వలన జరిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ శ్రీమతి బత్తుల పద్మావతి అన్నారు. స్థానిక మానుకొండ కళ్యాణ మండపంలో గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిషేధచట్టం 2006 జీవో ఎంఎస్ 31 పై అవగాహన సదస్సు జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, దానివల్ల మహిళలు ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ వివాహల పట్ల అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా పద్మావతిని ఎమ్మెల్యే పిన్నెల్లి తదితరులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, కమిషనర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణా రాష్ట్రం నల్గొండ సమావేశంలో పాల్గొన్న పల్నాడు జిల్లా ఎస్‌పి రవి శంకరరెడ్డి, చెక్‌పోస్ట్ అధికారులు, సిబ్బంది

చెక్‌పోస్ట్ భద్రతకు పూర్తి సహకారం

పల్నాడు జిల్లా ఎస్‌పి వై.రవిశంకర్‌రెడ్డి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లా కేంద్రం నల్గొండలో గురువారం అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లాల సహకార సమావేశం జరిగింది. నల్గొండ జిల్లా ఎస్పీ అపూర్వ రావ్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దు పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సీఐలు మరియు సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో ఈ సమావేశం నిర్వహించారు. ఇరు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత పోలీస్ స్టేషన్ల పరిధిలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలలో భాగంగా సరిహద్దు ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరోధించడానికి ప్రస్తుతం ఉన్న చెక్ పోస్టలను మరింత కట్టుదిట్టం చేయడం, అవసరం అయిన ప్రాంతాల్లో నూతన చెక్ పోస్టలను ఏర్పాటు చేయడం వంటి విషయాలపై చర్చించారు. కష్ణానది పరివాహక ప్రాంతంలో నది ద్వారా అక్రమ రవాణా సాగించే వారిపై ప్రత్యేక దష్టి సారించాలని, అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీలు పోలీస్ సిబ్బందికి సూచించారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు క్షుణ్ణంగా జరిగే విధంగా పోలీసు అధికారులను మరియు సిబ్బందిని నియమించి సరిహద్దు పోలీస్టేషన్ల వారు సమన్వయం చేసుకునే విధంగా మార్గ నిర్దేశం చేశారు. సరిహద్దు ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ల అధికారులు మంచి సత్సంబంధాలు కలిగి అప్రమత్తంగా ఉంటూ అందిన సమాచారాన్ని తమ సరిహద్దులో ఉన్న అధికారులకు చేర వేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నగదు మరియు మద్యం వంటి వాటిని అక్రమ రవాణా చేయడం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపాలని పోలీసు అధికారులకు నల్గొండ, పల్నాడు ఎస్పీలు సూచించారు. సమావేశంలో సూర్యాపేట ఎస్పి రాజేంద్రప్రసాద్, సత్తెనపల్లి డిఎస్పి ఆదినారాయణ, గురజాల డిఎస్పి పల్లపు రాజు, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఓటరు సర్వేలో 1,77,901 దరఖాస్తులు

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా ఎస్.ఎస్.ఆర్-2024 ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్‌రెడ్డి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 లో ఇంటింటికీ ఓటరు కార్డుల వెరిఫికేషన్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో బిఎస్‌పి తరపున సిహెచ్.వాసు, బిజెపి నుండి ఆర్.భాస్కరరావు, టిడిపి నాయకులు ఓంకార్, వైసిపి నాయకులు అత్తోట జోసఫ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటింటికీ ఓటరుకార్డు వెరి ఫికేషన్, ఎస్.ఎస్.ఆర్ 2024కు సంబంధిం చిన అన్ని ప్రక్రియలు పారదర్శకంగా, సక్రమం గా నిర్వహించటం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు జిల్లా ఎన్నికల అధికారిగా తొలగించిన ఓట్లను నియోజకవర్గాల్లో ర్యాండమ్‌గా పరిశీ లిస్తున్నామన్నారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారమే క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేసిన తరువాతే ఈఆర్వోలు ఓట్లు తొలగింపు దరఖా స్తులు పరిష్కరించినట్లు

మాట్లాడుతున్న కలెక్టర్

తెలిసిందన్నారు. ఇప్పటికే జిల్లాలో ఇంటింటికి ఓటరు కార్డు వెరిఫికేషన్ ప్రక్రియ, రీవెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయ్యిందన్నారు. పోలింగ్ స్టేషన్ల రేషన లైజేషన్ ప్రక్రియ ఈనెల 15వ తేది లోపు పూర్తిచేసి ప్రతిపాదనలు అందించాలని ఈఆర్‌ఓ లకు సూచించడం జరిగిందన్నారు. క్లైమ్‌లకు సంబంధించి 1,77,901 దరఖాస్తులు అందాయని, అందులో 1,41,639 క్లయింలను సెప్టెంబర్ 25వ తేది లోపు పరిష్కరించాలని సూచించడం జరిగిందన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లలితా, వెంకటశివ రామిరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజ, , డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో చంద్రయాన్-3 మహోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఎయిమ్స్‌లో గురువారం చంద్రయాన్-3 మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ డైరెక్టర్ ముఖేష్ త్రిపాటి మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన వలన, సాంకేతిక స్వదేశీ ఆవిష్కరణల అభివృద్ధి, వైద్య పరిశోధన తదితర రంగాల్లో సరికొత్త విధానాలకు మార్గదర్శకంగా ఉంటుందని అన్నారు. చంద్రయానం 3 చంద్రమండలంపై చేసిన విన్యాసాలను ఆడిటోరియంలో వీడియో ప్రదర్శించారు. ఇస్రో అంతరిక్ష పరిశోధనల శాస్త్రవేత్తల విజయం పట్ల అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీమంతా కుమార్ దాస్, డాక్టర్ వి దీప్తి, డాక్టర్ దేశ రామ మోహన్, మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ వినీత థామస్ అబ్రహం, డాక్టర్ ఆర్ ధనస్సు ఎంబిబిఎస్ విద్యార్థులు, బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులు, ఎయిమ్స్ అధికారులు పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో చంద్రయాన్ విన్యాసాలను వీక్షిస్తున్న ముఖేష్ త్రిపాఠి తదితరులు

హెడ్ కానిస్టేబుల్ పిల్లలకు రాష్ట్రస్థాయి పతకాలు

విద్యార్థులను అభినందించిన ఎస్‌పి అరిఫ్ హాఫీజ్

ప్రజాశక్తి - గుంటూరు సిటీ

రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించిన కానిస్టేబుల్ పిల్లలను గురువారం ఎస్‌పి ఆరిఫ్ హాఫీజ్ సన్మానించారు. ఇటీవల రైల్వే గుంతకల్ ఇనిస్టిట్యూట్ అనంతపురం అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అండర్ -16 సాఫ్ట్ టెన్నిస్ పోటీలలో ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ షేక్ గౌస్ మొహియుద్దీన్ పిల్లలు అబ్‌రార్ అహ్మద్, అకేయార్ అహ్మద్ ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఎస్పి ఆరిఫ్ హాఫీజ్ మాట్లాడుతు హెడ్ కానిస్టేబులుగా పని చేస్తూ పిల్లలకు క్రీడల పట్ల ఎంతో ఆసక్తితో సాధనం చేయించి, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి, పతకాలు తీసుకురావటం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి, జిల్లాతో పాటు పోలీస్ శాఖ కూడా పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.